మార్కాపురం.. పోలింగ్‌లో ఉత్సాహం

మార్కాపురం: ఈ నెల 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గంలో ఓటర్లు భారీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకుని చైతన్యాన్ని చాటారు. మారుమూల గ్రామాల్లో సైతం పోలింగ్ శాతం ఎక్కువగా నమోదు కావడం విశేషం. నియోజకవర్గంలో మొత్తం 2,14,608 మంది ఓటర్లు ఉండగా, ఎన్నికల్లో 1,87,952 మంది ఓటు వేశారు. ఇందులో 95,195 మంది పురుషులు కాగా, మహిళలు 92,750 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారు. నియోజకవర్గంలో 87.58 శాతం పోలింగ్ నమోదైంది.

మార్కాపురం మండలం

పోలింగ్ బూత్	పంచాయతీ	పురుషులు	మహిళలు	మొత్తం ఓట్లు
1.	జమ్మనపల్లి	418	444	862
2.	నికరంపల్లి	404	381	785
3.	నికరంపల్లి	314	321	635
4.	పెద్ద నాగులవరం	471	459	930
5.	పెద్ద నాగులవరం	437	423	860
6.	దరిమడుగు	230	217	447
7.	దరిమడుగు	268	245	513
8.	దరిమడుగు	300	280	580
9.	దరిమడుగు	290	292	582
10.	ఇడుపూరు	387	389	776
11.	రాజుపాలెం	336	317	653
12.	పడమటిపలి	482	472	954
13.	పిచ్చికుంటపల్లి	196	187	383
14.	గజ్జలకొండ	308	299	607
15.	గజ్జలకొండ	261	251	512
16.	గజ్జలకొండ	450	454	904
17.	పెద్ద యాచవరం	402	360	762
18.	పెద్ద యాచవరం	352	358	710
19.	మొద్దులపల్లి	304	292	596
20.	నాయుడుపల్లి	382	383	765
21.	నాయుడుపల్లి	408	419	822
22.	బోడపాడు	314	286	600
23.	బోడపాడు	270	273	543
82.	వేములకోట	452	442	894
83.	వేములకోట	437	415	852
84.	కొట్టాలపల్లి	359	322	681
85.	వేములకోట	293	268	561
86.	కోల భీమునిపాడు	625	594	1219
87.	గొట్టిపడియ	484	454	938
88.	గొట్టిపడియ	415	399	814
89.	చింతకుంట	512	500	1012
90.	చింతకుంట	651	488	1139
91.	బిరుదులనరవ	377	349	726
92.	తిప్పాయపాలెం	364	317	681
93.	తిప్పాయపాలెం	311	300	611
94.	మిట్టమీదిపల్లి	360	330	690
95.	భూపతిపల్లి	462	429	891
96.	భూపతిపల్లి	500	597	1097
97.	బొందలపాడు	331	300	631
98.	మాల్య వంతునిపాడు	634	565	1199
99.	కొండేపల్లి	337	333	670
100.	కొండేపల్లి	339	327	666
101.	రామ చంద్రాపురం	434	431	865
102.	గొగులదిన్నె	336	318	654
103.	గోగులదిన్నె	339	337	676
104.	రాయవరం	383	396	779
105.	రాయవరం	350	335	685
106.	రాయవరం	333	321	654
107.	రాయవరం	265	272	537
108.	రాయవరం	294	295	589
109.	రాయవరం	319	312	631

తర్లుపాడు మండలం

110.	గోరుగుంతలపాడు	139	117	256
111.	సీతానాగులవరం	557	542	1099
112.	సూరేపల్లె	258	219	477
113.	కేతగుడిపి	471	474	945
114.	కేతగుడిపి	508	512	1020
115.	గానుగపెంట	371	337	708
116.	గానుగపెంట	355	362	717
117.	పోతలపాడు	383	378	761
118.	పోతలపాడు	374	339	713
119.	రాగసముద్రం	384	352	736
120.	కలుజువ్వలపాడు	427	400	827
121.	కలుజువ్వలపాడు	409	381	790
122.	కొండారెడ్డిపల్లె	350	312	662
123.	ఓబాయిపల్లె	395	323	718
124.	జగన్నాథపురం	260	244	504
125.	తుమ్మలచెరువు	345	305	650
126.	తుమ్మలచెరువు	334	336	670
127.	తర్లుపాడు	282	274	556
128.	తర్లుపాడు	255	274	529
129.	తర్లుపాడు	349	337	692
130.	తర్లుపాడు	356	342	698
131.	తర్లుపాడు	251	276	527
132.	తర్లుపాడు	312	241	553
133.	చెన్నారెడ్డిపల్లె	494	406	900
134.	చెన్నారెడ్డిపల్లె	471	432	903
135.	మంగళకుంట	393	352	745
136.	మీర్జాపేట	358	337	695
137.	మీర్జాపేట	310	294	604
138.	కారుమానుపల్లె	287	258	545
139.	గొల్లపల్లె	299	299	598
140.	రోలుగుంపాడు	220	204	424
141.	నాగెళ్లముడుపు	366	382	748
142.	నాగెళ్లముడుపు	351	344	695
143.	తాడివారిపల్లె	350	321	671
144.	తాడివారిపల్లె	266	265	531

కొనకనమిట్ల మండలం

145.	గనివానిపాడు	318	329	647
146.	అంబాపురం	330	298	628
147.	రేగడపల్లి	294	297	591
148.	వాగుమడుగు	318	309	627
149.	మునగపాడు	452	411	863
150.	మునగపాడు	372	369	741
151.	వెలిగండ్ల	352	299	651
152.	వెలిగండ్ల	264	241	505
153.	మంగాపురం	298	305	603
154.	నాగరాజుకుంట	583	544	1127
155.	చింతగుంట	332	310	642
156.	చింతగుంట	262	258	520
157.	వద్దిమడుగు	583	533	1116
158.	నాగిరెడ్డిపల్లి	282	303	585
159.	గార్లదిన్నె	371	372	743
160.	మర్రిపాలెం	299	294	593
161.	గుర్రాలమడుగు	402	392	794
162.	ఎదురాళ్లపాడు	501	432	933
163.	తువ్వపాడు	376	330	706
164.	తువ్వపాడు	330	336	666
165.	కొనకనమిట్ల	500	441	941
166.	కొనకనమిట్ల	350	335	685
167.	కొనకనమిట్ల	232	238	470
168.	సిద్దవరం	503	405	908
169.	సిద్దవరం	556	541	1097
170.	పేరారెడ్డిపల్లి	370	357	727
171.	కాట్రగుంట	351	308	659
172.	కాట్రగుంట	300	294	594
173.	వింజవర్తిపాడు	215	198	413
174.	సలనూతల	481	395	876
175.	చిన మనగుండం	329	303	632
176.	చిన మనగుండం	377	306	683
177.	నాయుడుపేట	383	354	737
178.	గొట్లగట్టు	452	447	899
179.	గొట్లగట్టు	382	404	786
180.	ఎన్.పేట ఎస్సీ కాలనీ	247	225	472
181.	నాగంపల్లి	514	486	1000
182.	గరివెనపెంట	272	237	509
183.	పాతపాడు	342	342	684
184.	ఇరసల గుండం	421	378	799
185.	ఐచ్చుల కూరపాడు	366	357	723
186.	చినారికట్ల	506	427	933
187.	చినారికట్ల	548	510	1058
188.	పెదారికట్ల	483	485	968
189.	పెదారికట్ల	481	421	902
190.	పెదారికట్ల	345	314	659
191.	పెదారికట్ల	225	232	457

గిద్దలూరులో భారీ వర్షం

గిద్దలూరు రూరల్: అల్పపీడన ద్రోణి ప్రభావంతో గిద్దలూరులో శనివారం మధ్యాహ్నం నుంచి వర్షం కురిసింది. దీంతో వేసవితాపం నుంచి బయటపడినట్లు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వర్షంతో పట్టణంలోని వీధులు కొంతమేర జలమయమయ్యాయి. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు వైద్యసేవలను అందించే కార్యాలయంలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో వైద్యం సహాయం కోసం వచ్చే వారు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు.

భక్తిశ్రద్ధలతో వాసవీమాత జయంతి



బంగారు చీర అలంకారంలో వాసవీమాత



అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే అన్నా దంపతులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని మెయిన్ బజారులో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో వాసవీమాత జయంతి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, క్షీరాభిషేకం, సహస్రనామార్చన, 8 గంటలకు వైశ్యపతాకాన్ని పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ ఆవిష్కరించారు. 8.30 గంటలకు కన్యకలచే కోనేరు నుంచి కళశాలతో నీరు తీసుకొచ్చారు. మహన్యాసపూర్వక రుద్రాభిషేకం కార్యక్రమాలు ఆలయ అర్చకులు జొన్నభట్ల రాముశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. 10 గంటలకు లక్ష కుంకుమార్చన, 12.30 గంటలకు మంగళహారతి మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని బంగారు చీరతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కార్యదర్శి ఎస్వీ సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్ కమిటీ సభ్యులు, ఉభయదాతలు పాల్గొన్నారు.

భక్తి పరవశం.. చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి, పార్వతి సమేత రాజనగరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తి పరవశంతో వేడుకగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం చెన్నకేశవస్వామికి అర్చనలు, అభిషేకాలు, విశేష పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంగళ వాయిద్యాలతో స్వామి వారిని గ్రామంలో అలంకరించిన వాహనంలో ఉత్సవం నిర్వహించారు. ఉత్సవ ఉభయ దాతలుగా గ్రామస్తులు వ్యవహరించారు. వేదపండితులు నంద్యాల వెంకట కృష్ణ కిరణ్, నుదురుపాటి వెంకటకృష్ణారావులు స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. ఉత్సవంలో ప్రజలు స్వామివారికి వారు పోసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.



ఉత్సవంలో చెన్నకేశవస్వామి

బంధుమిత్రుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది. నేడు ఆదివారం చెన్నకేశవస్వామి రథోత్సవం, సోమవారం వసంతోత్సవం, మంగళవారం ఏకాంతసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా వాసవీమాత జన్మదినోత్సవం



కొమరోలు : వాసవిమాత పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న పూజారి, చిన్నారులు

కొమరోలు: మండల కేంద్రమైన కొమరోలులోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవీమాత జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు తుమ్మలపెంట వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి హరిహరశర్మ, చిన్నారులు కేక్‌ను కట్ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఈఏపీ సెట్



విద్యార్థులను తనిఖీ చేస్తున్న కళాశాల సిబ్బంది

మార్కాపురం: స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఏపీ ఈఏపీ సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతున్నట్లు కళాశాల సెక్రెటరి, కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య శనివారం తెలిపారు. కళాశాలలో జరిగిన ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పూర్తిగా తనిఖీలు నిర్వహించిన అనంతరం లోపలికి ప్రవేశం కల్పించారు.సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



వెంకటేశ్వరరెడ్డి



నిహారిక

మార్కాపురం టౌన్: తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని జ్ఞానశ్రీ విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు అకాడమి డైరెక్టర్ ఎం.మల్లికార్జునరావు శనివారం విలేకరులకు తెలిపారు. పి.వెంకటేశ్వరరెడ్డి 8,566, ఎం.హెమంత్ కుమార్ 11,208, ఓ.నిహారిక 18,426, పి.భావ్యశ్రీ 21,400 ర్యాంకులను సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని అకాడమి డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.



భవ్యశ్రీ



హేమంత్

వేడుకగా బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు



గనివానిపాడులో నైవేద్యాలతో మహిళలు



భక్తులకు అన్నదానం

కొనకనమిట్ల: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గనివానిపాడు, మునగపాడు, కొనకనమిట్ల, చినమనగుండం, పెదారికట్ల గ్రామాల్లోని బ్రహ్మంగారి ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు బ్రహ్మంగారి స్వామిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు. ఆయా గ్రామాల్లో ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గనివానిపాడులో సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఉత్సవం నిర్వహించి బ్రహ్మంగారి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆరాధన ఉత్సవాల సందర్భంగా పలు గ్రామాలకు చెందిన భక్తులు బ్రహ్మంగారి మఠానికి వెళ్లారు. పొదిలి ఆర్టీసీ డిపో నుంచి బ్రహ్మంగారి మఠంకు స్పెషల్ బస్సులు నడిపారు.

జాతీయ లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించాలి

గిద్దలూరు రూరల్: జాతీయ లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ఓంకార్ అన్నారు. స్థానిక కోర్టు భవనం ఆవరణలో శనివారం జూన్ 29 వ తేదీ నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌పై పోలీసు అధికారులకు, బ్యాంక్ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులకు రాజీమార్గం ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ ఉపయోగపడుతుందని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. లోక్‌అదాలత్ ద్వారా ప్రతి కక్షిదారుడికి ఎంతగానో ఉపయోగం ఉంటుందన్నారు. కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం వల్ల సమాజంలో శాంతి నెలకొంటుందని చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి బి.మేరిసారాదానమ్మ, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి

ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవునికి శాంతి కల్యాణం

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం కనువిందుగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు నిర్వహించింది. రాజ్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయ మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలకరణలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. చెన్నకేశవుని శాంతి కల్యాణానికి ఉభయదాతలు కల్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణాన్ని భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ పి.కెశవరావు, ఈవో జి.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకారంలో చెన్నకేశవ స్వామివారు

గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి



కొనకనమిట్లలో మాట్లాడుతున్న ఎస్ఐ

కొనకనమిట్ల: గ్రామాల్లో రాజకీయపార్టీల నాయకులు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని ఎస్ఐ మాధవరావు సూచించారు. శనివారం అన్నీ గ్రామాల రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన శాంతి భద్రతలపై చర్చించారు. ఎన్నికలు ముగిశాయని ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దన్నారు. ప్రశాంత వాతావరణంలో గ్రామాల్లో అందరు కలిసి మెలిసి ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడుకొని, గొడవలు పడి పోలీస్‌స్టేషన్లకు వచ్చి ఇబ్బందులు పడకూడదని నాయకులకు సూచించారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



మాట్లాడుతున్న శిరీష, పక్కన శివారెడ్డి

మార్కాపురం: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఈ నెల 15 నుంచి జూన్ 7వ తేదీ వరకు విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నామని గ్రంథపాలకులు జి.శివారెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. రోజూ ఉదయం 8 నుంచి 8.30 గంటల వరకు కథలు చదివి వినిపించటం, 8.30 నంచి పుస్తకాలు చదివించటం, అనంతరం పుస్తక సమీక్షలు, చిత్రలేఖనం, చెస్, క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపాలని కోరారు. స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చేవారు తనను సంప్రదించాలని కోరారు. శనివారం హాజరైన విద్యార్థులకు మహిళ పోలీస్ వై.శిరీష వ్యక్తిత్వ వికాసం, చదరంగం గురించి వివరించారు.

కౌంటింగ్ రోజు ఘర్షణలకు దిగితే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రామకోటయ్య

కంభం: ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఘర్షణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కంభం సీఐ జె.రామకోటయ్య అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇంకా కౌంటింగ్‌కు 15 రోజుల సమయం ఉన్నందున అప్పటి వరకు శాంతియుతంగా ఉండాలని, ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా గొడవలకు దిగినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై పులిరాజేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

మార్కాపురం రూరల్: మండలంలోని తిప్పాయపాలెం గ్రామ సమీపంలోని కొండ గృహంలో స్వయంభూ వెలసిన శివపార్వతులకు గ్రామస్తులు శనివారం భక్తిశ్రద్ధలతో కల్యాణం నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజలు ఈ కొండ గుహలో వెలసిన శివున్ని మునీశ్వరుడుగా పిలుచుకుంటూ పూజలు నిర్వహిస్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను పూలతో అలంకరించి స్వామి అమ్మవార్లను ప్రతిష్ఠించి కల్యాణం నిర్వహించారు. నారాయణస్వామి, కేవి రమణారెడ్డి పాల్గొన్నారు.



శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బేస్తవారిపేట: స్థానిక గ్రంథాలయంలో జరిగే వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి కోరారు. శనివారం గ్రంథాలయంలో విద్యార్థులకు కథలు వినిపించడం, పుస్తక సమీక్ష, చెస్, క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లిషుపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను వేసవి విజ్ఞాన శిబిరాలకు పంపాలని గ్రంథపాలకుడు కోరారు.



ఇంగ్లిషు గ్రామర్‌పై శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు